# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 26 మే 2024 | పేజీలు : 8


## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి బీజేఎంసీ నూతన మేయర్, డిప్యూటీ మేయర్లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన మేయర్‌గా బాధ్యతలు తీసుకున్న మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు సీఎం రేవంత్‌రెడ్డిని, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ ముఖ్య సలహదారుడు వేం నరేందర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కార్పోరేషన్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ మేరకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో పర్యటించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 25): నిర్మాణంలో ఉన్న వివిధ పాఠశాలలో శనివారం మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి సందర్శించి పరిశీలించారు.

మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదో డివిజన్ బొద్ర మోని రోహిణి రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పర్యటన నిమిత్తము కుర్మల్ గూడ,ఇంద్రానగర్లో గల ప్రైమరీ స్కూల్ ను, శనివారం మాజీ తెలంగాణ విద్యాశాఖ మంత్రి నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... కుర్మల్ గూడ లోని నున్న ప్రాంత ప్రజలందరికీ జూన్ నెల పాఠశాలలో రీఓపెన్ సందర్భంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. ఇక్కడ ఉన్న దాదాపు 1500 కుటుంబాలు నివసిస్తున్నాయని ఇక్కడున్న ప్రజలందరికీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేస్తానని కృష్ణ వాటర్, అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్న బస్తి ఆస్పత్రి అదేవిధంగా ప్లే గ్రౌండ్ కొరకు ఖాళీ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అంత కన్నా ముందు అక్కడ ఉన్న అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. మిగతా 2లో

## నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు

- విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు
- 415 కిలోల విత్తనాలు సీజ్
- వివరలు వెల్లడించిన రూరల్ సీఐ అశోక్



బషీరాబాద్, మేజర్ న్యూస్ (మే 25)ః లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తాండూరు రూరల్ సీఐ అశోక్ కుమార్ అన్నారుఈ సందర్భంగా సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. విశ్వసనీయ సమాచారం మేరకు బషీరాబాద్ ఎస్. ఐ రమేష్ కుమార్ తన సిబ్బందితో పాటు ,స్థానిక వ్యవసాయ అధికారులు వెన్నెల, సూర్య ప్రకాష్ ల బృందం ఏక్మాయి గ్రామానికి వెళ్ళగా అక్కడ ఇద్దరూ వ్యక్తులు నకిలీ విత్తనాలు కలిగిన రెండు సంచులను తరలిస్తుండగా పట్టుకుని విత్తనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 415 కేజీలు విత్తనాలను రైతులకు విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు చెప్పారు. మిగతా 2లో

## అధిక ధరలకు విక్రయిస్తున్న పత్తి విత్తనాలు

### పట్టించుకోని వ్యవసాయ అధికారులు



శంకరపల్లి మేజర్ న్యూస్( మే 25)

పత్తి విత్తనాలను అమ్మకం దారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరలకు పత్తి విత్తనాలను విక్రయిస్తుండటం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో యుఎస్ 7067, నూజివీడు, సదానంద పత్తి విత్తనాలకు ఎక్కువ మొత్తంలో రైతులలో డిమాండ్ ఉండటం వలన, అమ్మకం దారులు ఈ విత్తనాల పట్ల మార్కెట్లో ఎక్కువ ధరలకు విక్రయించడంతో సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు ఎన్నిసార్లు ఫర్టిలైజర్ షాప్ లలో తనిఖీలు నిర్వహించిన, కొందరి దుకాణదారుల వ్యవహార శైలి మారడం లేదు. ప్రభుత్వం రైతుల విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న, అధికారుల వైఫల్యం వలనే ఇలాంటివి జరుగుతున్నాయని పత్తి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మందుల దుకాణాలలో అధికారులు నామమాత్రంగా, తనిఖీలు నిర్వహిస్తూ దుకాణదారుల పట్ల అధికారులు చూసి చూడనట్లుగా వివరిస్తున్నారని రైతులు ఆరోపణలు చేస్తున్నారు. మిగతా 2లో

### అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో

# మహిళలు భాగస్వాములు కావాలి

★ చేపట్టే పనులు నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలి : జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 25)ః అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనుల్లో మహిళలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ మున్సిపల్, మండల పరిధిలోని కొంపల్లి, రామయ్య గూడ, కొటాలగూడ, కామారెడ్డి గూడ ప్రాథమిక పాఠశాలప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకై బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో చేపట్టే వివిధ పనులకు అంచనాల మేరకు కొంత నిధులను ముందుగానే చెల్లించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాలల్లో చేపట్టే పనులు నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నీటి సౌకర్యం, టాయిలెట్స్ నిర్మాణాలు, మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా చేపట్టాలని ఆయన తెలిపారు. వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే అలాంటి వాటిని సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మిగతా 2లో



# బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో పర్యటించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి


**మొదటిపేజీ తరువాయి...** కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి కోఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్ పాషా, ప్రజా ప్రతినిధులు నాయకులు భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు. ★బడంగ్పేట్లో మెగావాల్ సి ఎస్ ఆర్ హై స్కూల్ బిల్డింగ్ పనులు పరిశీలించిన సబితా రెడ్డి నూతనంగా నిర్మించనున్న హైస్కూల్ బిల్డింగు పనులను సందర్శించ పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ తో పాటు కార్పొరేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి సందర్శించి పరిశీలించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని మెగావాల్ 12 కోట్లతో ఏర్పాటు చేస్తున్న మీర్పేట్,బడంగ్పేట్, మహేశ్వరం పాఠశాలలో సి ఎస్ ఆర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ, కెసిఆర్ ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమాన్నికీ సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మెగావాల్ ఇక్కడ పాఠశాల పనులను తొందరగా పూర్తిచేసి విద్యార్థులకు అందించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు తోపాటు స్థానిక వివిధ సంఘాల అధ్యక్షులు సహకరించాలని కోరారు. బడంగ్పేట్ మున్సిపాలిటీ జేఎన్ఆర్ఎం కాలనీ నుంచి కుర్మల్ గూడకు విద్యార్థులు వెళుతున్న కారణంగా అక్కడే స్కూల్ ఏర్పాటు చేయాలని గతంలోనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం జూన్ లోనే కాలనీలో స్కూలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మరియు మౌలిక సదుపాయాల నిమిత్తము ప్రజలకు అన్ని సదుపాయాలు అందుబాటులో తీసుకొస్తామని సబితా రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి , స్థానిక కార్పొరేటరు, బడంగ్పేట్ మున్సిపాలిటీ సంబంధించిన కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో మహిళలు భాగస్వాములు కావాలి

**మొదటిపేజీ తరువాయి...** పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూతన పాఠశాల భవనాలుగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ పాఠశాలల్లో కావలసిన పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తలుపులు, కిటికీలు, గోడల పగుళ్లు, సీలింగ్ పనులు వంటివి చేపట్టి కొత్త పాఠశాల భవనాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.కొటాలగూడ బేష్‌కొటాలగూడ పాఠశాలలో చేపడుతున్న పనులు కలెక్టర్ పరిశీలించిన అనంతరం పనులు నాణ్యతగా ఉన్నాయని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శాంతాబాయి, పనులు చేపడుతున్న బాల్ రెడ్డిలను కలెక్టర్ అభినందించారు. ఇంకా పాఠశాలలో చిన్న చిన్న పనులను చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి కలెక్టర్ ఉంచారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా వికారాబాద్ మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈఓ సుధీర్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎంపీడీఓ వినయ్ కుమార్, మండల విద్యాధికారి బాబు సింగ్, ఏ పీ ఓ నాగరాజు, కొంపల్లి హెచ్ఎం వెంకట్ రెడ్డి, కామారెడ్డి హెచ్ఎం మౌనిక, కొటాలగూడ హెచ్ఎం వెంకట్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాటశాలల చైర్మన్లు రహిమ బేగం, స్వరూప, శాంతాబాయి, సుజాత లతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపికి అఖండ మెజార్టీ స్థానాలు

## ★హిందూ దేవాలయాలలో అందెల శ్రీరాములు పూజలు



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 25): అబుదాబిలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు హిందూ దేవాలయాలన్నీ సందర్శించారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో బిజీబిజీగా నడిపిన శ్రీరాములు యాదవ్ ఇటీ వలే కుటుంబ సభ్యులతో కలిసి దుబాయి పర్యటనకు వెళ్లారు. ప్రతిరోజు పూజ చేసుకుని హిందూ సాంప్రదాయం పాటించే శ్రీరాములు అబూ దబిలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించాలని స్వామి నారాయణ ఆలయంలో దేవాది దేవుళ్లను వేడుకున్నారు. అక్కడ తెలుగు ప్రజలతో మమేకం అయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చాక విదేశాలలోనూ భారత ప్రతిష్ట కీర్తి పెరిగిందని గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంటు సహా తెలంగాణలో డబుల్ డిజిట్ స్థానాలలో బిజెపి విజయం సాధించాలని ఆయన ప్రార్థనలు చేశారు. సకల దేవతలకు నిలయంగా ఈ ఆలయం మారిందని భారతీయ జనతా పార్టీ మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందేల పేర్కొన్నారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం: ఏఈ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మే 25): నేడు ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ పరిధి లో ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉండటం వలన స్వల్ప వ్యవధిలో విద్యుత్ అంతరాయం జరగనున్నదని ఇబ్రహీంపట్నం ఏఈ శ్రీనివాస్ శనివారం నాడు ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ ప్రాంతంలో ఇబ్రహీంపట్నం ఫీడర్ పరిధిలో ఉన్న మహంకాళి నగర్, గాంధీనగర్, శ్రీ సాయి నగర్, గోకుల్ నగర్, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జంగాల బస్తి, పాతబస్తీ, బీరప్ప టెంపుల్ ప్రాంతాలలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు కరెంటు లైను వైరుల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేస్తున్న కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం జరగనుంది అని అన్నారు. ఈ విద్యుత్ అంతరాయమునకు వ్యాపారస్తులు, వ్యవసాయదారులు, ప్రజలు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు



**మొదటిపేజీ తరు వాయి...** ఇట్టి నకిలీ పత్తి విత్తనాలని దౌల్తాబాద్ మండలం వీర్లపల్లి గ్రామస్తుడు అయిన వెంకట్రాములు దగ్గర నుంచి తీసుకొని వచ్చినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. బషీరాబాద్ మండల పరిధిలో తెలిసిన అమాయకులైన రైతులకు ఏక్మాయి గ్రామంలో అమ్మడానికి రాగా, విశ్వసనీయ సమాచారం మేరకు వారిని పట్టుకున్నామని వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బోయింది విఠలప్ప,దౌల్తాబాద్ మండలం ఈర్లపల్లి గ్రామానికి చెందిన చిన్న గుంట వెంకట్రాములు లను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నకిలీ పత్తి విత్తనాలను అమాయకులైన రైతులకు విక్రయించి వాటి ద్వారా అధిక దిగుబడి వస్తుందని మాయమాటలు చెప్పి, రైతులనుండి ఒక్కో కేజీకి రూ 1800 రూపాయల చొప్పున డబ్బు వసులు చేస్తున్నట్లు చెప్పారు.గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలనే విక్రయించాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అధిక ధరలకు విక్రయిస్తున్న పత్తి విత్తనాలు



**మొదటిపేజీ తరువాయి...** గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగిన, వ్యవసాయ అధికారులు మాత్రం మందుల దుకాణదారులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి, వారి పట్ల చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకొని మార్కెట్లో పత్తి విత్తనాలను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అమ్మేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అధిక ధరలకు పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబుమండలంలో ఎక్కడైనా సరే అధిక ధరలకు పత్తి విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే దుకాణదారులు రైతులకు పత్తి విత్తనాలు ఎక్కువ ధరలకు విక్రయించడం, పత్తి విత్తనాలు లూస్ గా ఇక్కడ ఇస్తే దుకాణదారుల లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. శనివారం రోజున శంకరపల్లి లోని కొన్ని దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా సరే విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఏఎమ్ సి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్ న్యూస్ ( మే 25): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నాగిల్ల సాయికుమార్ (20) ఇటీవలే మాడ్గుల శివారులోని బావిలో ఈతకు వెళ్ళి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాడు. ఈ మేరకు శనివారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు , ఆమనగల్లు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మండల మాజీ కో - ఆప్షన్ సభ్యులు జడ్డు చిన్నపురెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారకట్ల వెంకటయ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని రమేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. సాయికుమార్ మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఏఎమ్ సి మాజీ చైర్మన్ బి.కె.ఆర్ మాట్లాడుతూ సాయికుమార్ మృతి కలిచివేసిందని, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందన్నారు. ఆర్థిక సహాయం అందజేత సమయంలో బి.కె.ఆర్ వెంట కాంగ్రెస్ నాయకులు జెల్ల కొండల్ గౌడ్, జెల్ల రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# గోశాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 25): షాద్‌నగర్ మున్సిపాలిటీ చటాన్‌పల్లి రాంనగర్‌కాలనీలోగల సురభిమాత కామధేను గోమాత ఆలయంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. గోవు పవిత్రతకు, శుభానికి చిహ్నం అన్నారు. హిందూ సమాజం ఎంతో పవిత్రంగా ఆవును భావిస్తారని, గోమాతను భూజించి ఏదైనా తలిస్తే ఇట్టే సాకారం అవుతుందన్నారు. అనంతరం గోశాలలోగల గోవులకు ఏడాదికి సరిపడా పశుగ్రాసాన్ని ఎమ్మెల్యే అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెంది తిరుపతిరెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, రవికుమార్, అశోక్, మాణిక్యం, శేఖర్‌గౌడ్, శేఖర్, సున్నపు రాజు, కుమార్, దేవగిరి మహేష్, నర్సింహయ్య, నాగ సుదర్శనమ్మ, అరవిందదేవి, తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 25) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఓంనగర్ కాలనీలో బీ బ్లాక్ రోడ్ నెంబర్ 18 డ్రైనేజీ, మ్యానుహోల్స్, జామ్ కావడంతో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు. సమస్యను పరిష్కరించిన నరేష్, స్టాఫ్ బృందానికి ఓంనగర్ కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

# నిరుపేదలకు అండగా ఎస్వైఆర్ ఫౌండేషన్

## – ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి



ఫౌండేషన్ సభ్యులతో కలసి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న సామల సందీప్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 25) : ఎస్వైఆర్ ఫౌండేషన్ నిరుపేదలకు అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామానికి చెందిన శివరాత్రి లింగస్వామి గత కొన్ని నెలలుగా పక్షవాతంలో పాటు నిరుపేదరికంతో వైద్య ఖర్చులకు సహితం ఇబ్బంది పడుతుండడందాని మిత్రుల ద్వారా తెలుసు కోని ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ఎస్వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సందీప్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ సభ్యులతో కలసి రూ.20వేల ఆర్థిక సహాయం అందించారు. అంతే కాకుండా ఆదే గ్రామానికి చెందిన ఎన్.వెంకన్న నిరుపేదరికంతో పడుతున్న ఇబ్బందిని గుర్తించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు సందీప్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఎస్వైఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు అండగా నిలవడం ఆనందంగా ఉందని, యువత ఏదైన ప్రత్యేక దినాలు ఉంటే సరదాలకు పోకుండా సామాజికంగా ఆలోచించి అనాథ ఆశ్రయాలలో, నిరుపేదలకు ఏదైన కార్యక్రమాలు చేపడితే బాగుంటుందని సూచించారు. సాయంత్రం యువజన సంఘాలు, ఎస్ఎస్ఆర్ టీం సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదినం వేడుకలను అటహాసంగా జరుపుకున్నారు.



ఫౌండేషన్ సభ్యులతో కలసి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న సామల సందీప్ రెడ్డి

# హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 25): రాబోయే వర్షాకాలంలో హరితహారం లో భాగంగా నాటేందుకు మొక్కలు సిద్ధం చేయాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో నర్సరీని ఆయన పరిశీలించారు. అదే విధంగా గ్రామాల్లో ప్రజలకు ఆహ్లాదాన్ని ఇచ్చే పల్లె ప్రకృతి వనాలను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

# సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

## వ్యవసాయ అధికారి రమేష్




శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 25) : సబ్సిడీ పై రైతుసేవ సహకార సంఘంలో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నా యని శామీర్‌పేట వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. శనివారం శామీర్‌పేట మండలంలో ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రం శామీర్‌పేట రైతుసేవ సహకార సంఘంలో పచ్చిరొట్ట విత్తనాలైనా జనము, జీలుగా 60 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జనుము 40 కేజీల బస్తా రూ. 3620 ఉండగా సబ్సిడీ రూ. 2172 ఫోను రూ. 1448 చెల్లించాలన్నారు. అలాగే జీలుగా 30 కేజీల బస్తా రూ. 2790 ఉండగా సబ్సిడీ రూ. 1674 ఫోను రూ. 1116 చెల్లించాలని చెప్పారు. కావలసిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను సహకార సంఘంలో అందజేసి సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాలను తీసుకెళ్లాలని సూచించారు. ఈ విత్తనాలను పొలంలో చల్లుకొని 40 రోజులకు పొలంలో కళు ్ళ దున్నాలన్నారు. దీంతో నేల సారవంతం పెరిగి అధిక దిగుబడులు వస్తాయని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలి

## శామీర్‌పేట మండల తహశీల్దార్ యాదగిరి రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 25) : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని తహశీల్దార్ యాదగిరి రెడ్డి అన్నారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... రైతులు దలారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే రైతులు తమ ధాన్యమును విక్రయించాలని తెలిపారు. దళారులు అధికంగా తరుగు తీసి రైతులకు నష్టం కలిగిస్తారని చెప్పారు. కొనుగోలు కేంద్రంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని నేరుగా రైతులని అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగులు సమయానికి అందుతున్నయా లేదా తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి, స్థానిక రైతులు నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, రాంరెడ్డి, ఎల్లయ్య, భాను, ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ

## ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారికి తీవ్ర గాయాలు





కీసర, మేజర్ న్యూస్(మే,25): ద్విచక్ర వాహనంపై వెళుతున్న వారిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. అటుగా వెళుతున్న వాహనదారులు వెంటనే స్పందించి108 కు ఫోన్ చేశారు. అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది వాహనంలో నగరంలోని ఆసుపత్రికి తరలించారు. బాధితుల బంధువైన శ్రీకర్ తెలిపిన వివరాల ప్రకారం...... కీసర నుండి అల్వాల్ కు ద్విచక్ర వాహనంపై భార్యా భర్తలు ఇద్దరు చిన్నారులతో వెళ్తున్నారు. ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని డీసీఎం వాహనం యాదగిరి పల్లి సమీపంలోని జై భారత్ టింబర్ డిపో దగ్గర ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో గంగాధర్, అతని భార్య లక్ష్మి , మనుమరాళ్లు వివం కిత, సహస్ర లకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం వీరి బంధువు శ్రీకర్ కీసర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా యాసీన్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు



ఘట్కేసర్, మేజర్ న్యూస్ (మే 25) : మండల పరిధి మర్రిపల్లిగూడలోని యాసీ న్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగా యి. ఉదయం ముస్లిం సోదరులు దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి మొక్కులు తీర్చుకు న్నారు. సాయంత్రం జెండాకు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉర్సు నిర్వాహ కుడు మహ్మద్ ముస్తాఫా ఆధ్వర్యంలో గ్రామలో ఊరేగింపు (సందల్) నిర్వహిం చారు. డప్పు చప్పులు మధ్య యువకులు నృత్యాలు చేశారు. మండలం తో పాటు నగరం నుంచి భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. మజీద్ వరకు ర్యాలీ నిర్వహి ంచి జెండాను ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాహంగీర్, షానూర్, అజీజ్, రషీద్, ఫయాజ్, ఇస్మాల్, ఉబేద్, చిలుగూరి లక్ష్మన్, మాజీ ఉపసర్పంచ్ నరేష్, పల్లపు శ్రీకాంత్, సోమని శివ, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలను ప్రోత్సహిస్తాం...

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 25)ః ప్రాచీన కళలను ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రిచౌడాపూర్ మండల కేంద్రంలో శ్రీశ్రీ భక్త శీరియాల వీది నాటకం నాటకానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు అశోక్ కుమార్, చౌడాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు చేవ్వ యాదయ్య, మండల ఉపాద్యక్షులు రాములు, వెంకట్, సర్పంచ్, ఆంజనేయులు, గ్రామ ప్రజలు, కళాకారులు పాల్గొన్నారు.

# అక్రమ డొనేషన్ల వసూళ్లను అరికట్టండి

## : గోదా అరుణ్ యాదవ్



మేడ్చల్, మేజర్ న్యూస్ మే 25 : ప్రైవేట్ ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, తదితర వృత్తి విద్య కోర్సుల కాలేజీల్లో జరుగుతున్న అక్రమ డొనేషన్లను వెంటనే అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు గోదా అరుణ్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేనేజ్మెంట్ సీట్లతోపాటు కన్వీనర్ కోటా సీట్లకు ప్రైవేట్ కాలేజీలు లక్షల్లో డొనేషన్లను వసూలు చేస్తున్నాయాని ఆరోపించారు. కాలేజీ స్థాయి ఆధారంగా డొనేషన్ల కింద రూ.2 లక్షల నుండి రూ.10 లక్షల వరకు వసూలు చేస్తున్నారని వాటిని వెంటనే అరికట్టాలని ఉన్నత విద్యామండలి అధికారిని కోరారు. కన్వీనర్ కోటా సీట్లలో కూడా స్లైడింగ్ చేస్తూ సీట్లను మిగుల్చుకొని అముకుంటున్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చామన్నారు. సీట్లు అమ్ముకోవడం చట్ట విరుద్ధమని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మేనేజ్మెంట్ సీట్లను కౌన్సిలింగ్ చేయాలన్నారు. డొనేషన్లను వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించాలని, అనేక పేద కులాల విద్యార్థులు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద కులాల విద్యార్థులు డొనేషన్లు కట్టలేక ముఖ్యమైన కోర్సుల్లో చదవలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

## –మండలంలో 20అమ్మ ఆదర్శ పాఠశాలలు ఎంపిక



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 25) ః అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన పాఠశాలలో త్వరితగతిన మౌలికవసతుల కల్పన పనులను పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు అన్నారు. మండలంలోని దేవునిఎర్రవల్లి, గొల్లపల్లి, కౌకుంట్ల ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద మొదటి విడతలో 20పాఠశాలలు ఎంపికయ్యాయని, పాఠశాల పునః ప్రారంభంలోపు ఆదర్శ పాఠశాలలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. మౌలిక వసతులైన మరుగుదొడ్లు, కరెంట్ సరఫరా, ఎలక్ట్రిషన్ వివిధ పనుల గురించి ఎంఈవోను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం... ఎంపిక చేసిన అన్ని అదర్శ పాఠశాల భవనలో విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంఈవో సయ్యద్ అక్బర్, ఎంపీడీవో హిమాబిందు, డీఈఈ, ఏఈఈ, ఎంఎన్‌వో, పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, సీఆర్పీలు కృష్ణ, శంకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు రశీదు తీసుకోవాలి

## –డివిజన్ సహాయ సంచాలకులు డి.రమాదేవి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 25) ః విత్తనాల కొనుగోలులో రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని చేవెళ్ల డివిజన్ సహాయ సంచాలకులు డి.రమాదేవి అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి, దేవునిఎర్రవల్లి గ్రామాల్లో శనివారం విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఖరీఫ్ సీజన్‌లో రైతులు విత్తనాలు కొనేముందు జాగ్రత్తగా పరిశీలించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. లూజు సంచులో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విత్తన ప్యాకెట్లు, బిల్లులు పంట పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తన ప్యాకెట్లపై ఉన్న వివరాలను మ్యానుఫాక్చర్, ఎక్స్పైరీ తేదీలను తప్పనిసరి చూసి కొనుగోలు చేయాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈసమావేశంలో మండల వ్యవసాయాధికారిణి జి.తులసి, విస్తరణాధికారి కె.రమేష్, రైతులు తదితరులు ఉన్నారు.

# మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం





## పైప్ లైన్ పనులను ప్రారంభించిన కౌన్సిలర్ లక్ష్మీనారాయణ

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 25):శ్రీరామ కాలనీలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని అన్నారు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ. జల్ పల్లి మున్సిపాలిటీ 18వ వార్డు శ్రీరామ కాలనీ పరిధి శ్రీరామ హిల్స్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ వర్క్స్ అధికారులతో శనివారం 500మీటర్ల పొడవున,220ఇంచుల పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.గత కొన్ని సంవత్సరాలుగా జల్ పల్లి మున్సిపాలిటీ 18వ వార్డు శ్రీరామ కాలనీలో దిగువ నుండి ఎగువన ఉన్న శ్రీరామ హిల్స్ ప్రాంతం ప్రజలకు మంచినీటి కొరత పెద్ద సమస్యగా మారిందన్నారు.వాటర్ వర్క్స్ అధికారుల సహకారంతో మంచినీటి పైప్ లైన్లను వేయడంతో అక్కడి ప్రజలకు శాశ్వత పరిష్కారం లభించింది అన్నారు.వాటర్ పైప్ లైన్ పనులు పూర్తి అయితే శ్రీరామ కాలనీలో మంచినీటి సమస్యకు కొరత ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్,స్వామి కృష్ణారావు,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్ అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవంలో పాల్గొన్న సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 25): మీర్పేట్ లెనిన్ నగర్ లోనున్న శ్రీ అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల లెనిన్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవం పురస్కరించుకొని స్వామి వారికి అభిషేకం స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలో మాజీ మంత్రి మహేశ్వర నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్మాణ దశలో ఉన్న హై స్కూల్ బిల్డింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... రాబోయే విద్యా సంవత్సరం లోపు మిగిలిన పనులను పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టులకు ఆదేశించారు. చేపట్టే పనులను నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు.ఈ పర్యటనలో పాల్గొన్న మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప,నగరపాలక సంస్థ అధికారులు డి.ఈ.ఈ వెంకన్న, ఏ.ఈ.ఈ శ్రీనివాసులు, నాయకులు రాజు గూడు, లక్ష్మణ్ ముధిరాజ్,శ్రీను నాయక్,భూపేశ్ గౌడ్,అవినాష్, రాజు కుమార్, కాలనీవాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేఎంసీ చెక్‌పోస్టును మార్చి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వినతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ చౌరస్తాలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద ప్రజలకు ఇబ్బందిగా మారిన చెక్‌పోస్టును మార్చి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజేఎంసీ ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు, విజయ్ పద్మనాభంలు అన్నారు. ఈ మేరకు శనివారం చెక్‌పోస్ట్ సమస్యను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్‌ను కలిసి సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రాఫిక్ సమస్య గతంలో లేకపోయేదని, అప్పుడు సిగ్నల్ లేకున్నా చెక్‌పోస్టును నిర్మించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రాఫిక్ గణనీయంగా పెరిగిందని, చెక్‌పోస్టును వేరే చోటకు తరలించాలన్నారు. రోజు ప్యాణించే వేలాది వాహనదారులకు ఇబ్బందిగా ఉందని, సాధ్యమైనంత త్వరగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు జాయింట్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

## మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులు



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 25): మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ పనులను మహిళా సంఘాల ద్వారా అప్పగించడం జరుగుతుందని ఏపీఎం కవిత తెలిపారు. శనివారం పత్రికా ప్రకటనలో తెలుపుతూ.... మండల సమాఖ్యకు 53 పాఠశాలల ఓ విద్యార్థికి రెండు జతల 11,375 కుట్టాల్సి ఉందని 4 728 బేళ్ళ క్లాత్ మండలానికి కేటాయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. భాగంగా ఒక్కో యూనిఫామ్ జత 50 రూపాయలు అందించనుందని వివరించారు. స్కూల్ యూనిఫామ్స్ కొట్టడానికి మండలాల్లో నాలుగు క్లస్టర్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని తిమ్మాపూర్, లేమూర్, కందుకూర్ పులిమామిడి ఒక్కో క్లస్టర్ నందు 15 నుండి 20 మంది టైలర్లను గుర్తించి కుట్టు మిషన్లతో సహా మహిళా శక్తి శిక్షణ కేంద్రం నందు కుట్టుటకు గుర్తించడం జరుగుతుందని తెలిపారు.



అందరికీ నమస్కారం ఈరోజు ఆమనగల్ మండ లంలోని ఆమనగల్ పట ్టణంలో ఉన్న అధికృత డీలర్ల షాపులను తనిఖీ చేయడం జరిగింది ఇందులో భాగంగా సూర్య అగ్రి షాప్, శ్రీ మహేంద్ర ఫెర్టిలైజర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ తనిఖీ చేయడం జరిగింది. విత్తనాలు, ఎరువులు, పురుగు మం దులకు సంబంధించిన ఇన్వాయిసులు ,బిల్లులు మరియు రైతులకు మం జూరు చేసిన బిల్లులు పరిశీలించడం జరిగింది. రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి అరుణకుమారి, డీలర్లు సురేష్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఆమనగల్ ,మేజర్ న్యూస్( మే 25)

# ఎస్.కే.ఆర్ ట్రస్ట్ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డికి వరించిన డాక్టరేట్



సనగారి కొండల్ రెడ్డికి డాక్టరేట్‌ను అందజేస్తున్న సంస్థ సభ్యులు

వికారాబాద్,మర్పల్లి మేజర్ న్యూస్ (మే 25): తమిళనాడులోని గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ వర్చువల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్ వారు చెన్నైలోని భారతీయ విద్యా భవన్‌లో నిర్వహించారు. వివిధ రంగాలతో పాటు సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులకు డాక్టరేట్ ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లాలో ఎస్.కే.ఆర్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థుల కోసం ఉచితంగా కోచింగ్, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తోడ్పాటు, యువకుల కోసం క్రీడల పోటీలలో సహకారం అందించడం, ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం, చలివేంద్రాలు ఏర్పాటు, లాక్ డౌన్ లో నిరుపేదలకు ఉచితంగా రేషన్ కిట్లు అదే విధంగా ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర పరంగా ఎంతో మందికి సేవలం దించిన ఎస్.కే.ఆర్ ట్రస్ట్ చైర్మన్ – గ్రంథాల య సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి సేవలను గ్లోబల్ హ్యూమన్ పీస్ సంస్థ ప్రశంసించి వారి సేవలను గుర్తిస్తూ డాక్టరేట్ పట్టను గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ వ్యవస్థాపకులు డాక్టర్ మానుఏల్ మరియు రిటైర్డ్ జడ్జ్ – వైస్ ఛాన్సలర్ – గ్లోబల్ హ్యూమన్ పీస్ యూని వర్సిటీ న్యాయమూర్తి డా. కె. వెంకటేశన్ చే తుల మీదుగా అందజే శారు. ఈ సందర్భం గా ఎస్.కే.ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.సనగారి కొండ ల్ రెడ్డి మాట్లాడు తూ... ఈ డాక్టరేట్ పట్టాతో తన బాధ్యత మరింత పెరిగిందని నేను చేస్తున్న సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెల్పుతూ ఈ ఉత్సాహంతో తమ సేవాకార్యక్రమాలను మరింత ముందుకు తీసుకుని వెళ్తానని అదే విధంగా జిల్లా ప్రజలకు సేవలందించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. సనగారి కొండల్ రెడ్డికి డాక్టరేట్ రావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



డాక్టర్ సనగారి కొండల్ రెడ్డి

# ఉచిత హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ అనపురపు సురేష్

పూడూరు మేజర్ న్యూస్ (మే 25): పేద ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు సైబెజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ అనపురుపు సురేష్ అన్నారు మండల పరిధిలోని దేవనోనిగూడ దత్త గ్రామంలో సైబెజ్ ఆశ కంపెనీ, గ్లోబల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరికీ జనరల్ చెకప్స్, బి.పి, సుగర్,తదితర పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులని పంపిణి చేసినట్లు తెలిపారు. వర్షాలు పడి వాతావరణంలో మార్పుల కారణంగా జ్వరాలు ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల ఆరు బయట శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి పేద ప్రజలందరికీ వైద్య సేవలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మన గ్రామం మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు నీటి నిల్వలు ఏర్పడితే దోమలు గుడ్లు పెట్టి విషరాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరు బయట




చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను బండిలో మాత్రమే తడి చెత్త పొడి చేత వేరు చేసే ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూచన్న,తిరుపతి, సురేంద్ర, గ్లోబల్ హాస్పిటల్ డాక్టర్ ప్రతిభ జనరల్ ఫిజిషియన్, అశోక్, ఉపసర్పంచ్ దశరథ్,చిన్న నారాయణ, సీతారాంరెడ్డి, వెంకటయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎన్నారై రాజ్ మోహన్

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిజెపి నాయకుని కుటుంబానికి అండ

పూడూరు మేజర్ న్యూస్ (మే 25): బిజెపి పార్టీకి ఏనలేని సేవలు చేసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు చింతకింది సురేందర్ మరణం పార్టీకి తీరనిలోటు అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ అన్నారు. మండల పరిధిలోని కంకల్ గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు ఎన్నారై రాజ్ మోహన్ బీద కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలందరికీ తను అండగా ఉంటానని ఎవరికి ఏ సాయం వచ్చిన తనను సంప్రదించాలని తెలిపారు. బిజెపి పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాకలి వీరేష్, మండల కార్యదర్శి పల్లె కుర్వ శంకర్, బుగ్గనోళ్ళ మల్లేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు శ్రీశైలం, బూత్ అధ్యక్షులు దప్పు అశోక్, గోనె నిఖిల్, కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం.

# విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

## ఏఈఓ శిరీష

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 25): తాండూర్ మండల పరిధిలోని సిరిగిరి పేట్ గ్రామంలో విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ శిరీష మాట్లాడుతూ వానాకాలంలో వరి,పత్తి, కందులు ఇతర పంటలు సాగు చేయుటకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు.రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని, విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన సంచి మీద కంపెనీ పేరు,విత్తనరకం, బ్యాచ్ నెంబర్,లాట్ నెంబర్,రేటు ఉన్నదో పరిశీలించాలన్నారు. విత్తనం కొనుగోలు చేశాక రైతు తప్పకుండా బిల్ రశీదు తీసుకొని,అది పంట కాలం అయిపోయే వరకు భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. గ్రామంలో లూజు విత్తనాలు,తక్కువ, ఎక్కువ ధరలకు విత్తనాలు అమ్మే వారెవరైనా వస్తే రైతులు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మహిళలు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

# జిల్లా పాలన అధికారిని కలిసిన రాకొండ గ్రామస్తులు

- పంచాయతీ నిధుల దుర్వినియోగం పై విచారణ జరపాలని వినతి



దోమ, మేజర్‌న్యూస్ (మే 25): వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామ ప్రజలు శనివారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి నీ కలిసి వినతి పత్రం అందజేశారు. రాకొండ గ్రామ పంచాయతీ పరిధిలో నిధుల దుర్వినియోగం పట్ల విచారణ జరిపి నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖ అధికారులను ఇట్టి విషయంలో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపల వెంకటయ్య, చాపల లక్ష్మయ్య,గ్రామస్తులు చాపల శ్రీనివాస్, మజ్జిగ వెంకటయ్య, గుగ్గిల నరసింహులు,మజ్జిగ మహేష్ ,మజ్జిగ నరసింహులు,బండి రమేష్, బండి జంగయ్య, పిల్లి మురలీకృష్ణ,మజ్జిగ సంతోష్, కావాలి లక్ష్మయ్య,మజ్జిగ శ్రీనివాస్, బండి నర్సిములు, మజ్జిగమైపాల్, బండిశ్రీనివాస్, మజ్జిగమొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఎంపీడీవో రామకృష్ణ నాయక్



పాఠశాల అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 25): అమ్మ ఆదర్శ పాఠశాల కింద జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎత్తుకాల్వతండా, ఇప్పాయిపల్లి గ్రామాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల పనులు గడువులో పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి నాణ్యతతో నిర్మించి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తు కాల్వ తండా స్థానిక నాయకులు లోక్య నాయక్, ఇప్పాయిపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## జిల్లా బిజెపి గిరిజన మోర్చా కార్యదర్శి శంకర్ నాయక్



క్రికెట్ కిట్ అందజేస్తున్న శంకర్ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 25): యువత క్రీడల్లో రాణించి తమ నైపుణ్యాన్ని చాటాలని వికారాబాద్ జిల్లా బిజెపి గిరిజన మోర్చా కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. శనివారం చౌడపూర్ మండల పరిధిలోని రాంసింగ్ నాయక్ తండాలో క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తామని చెప్పారు. క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరకంగా దారుఢ్యంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అద్యక్షుడు హన్మంతు, క్రీడాకారులు సంజ్య, వినోద్, రాహుల్, చెతన్, శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో అక్రమ కట్టడాలు కూల్చివేత









మణికొండ, మేజర్ న్యూస్ (మే 25)ః మణికొండలోని అక్రమ కట్టడాలపై మున్సిపల్ అధికారులు కోరడా ఘులిపించారు. అక్రమ కట్టడాలకు ఇక చెక్ పెడుతామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని పర్మిషన్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మించిన బిల్డింగ్‌లపై టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచవటి కాలనీ, రాఘవేంద్రకాలనీ, పుప్పాలగూడ విలేజ్‌లలో పర్మిషన్‌కి మించి అదనంగా ఫ్లోరు నిర్మించినందుకు అదనపు అంతస్తులను కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాల వెనుక ఎంతటి వారున్నా ఉరుకునేది లేదని ఆయన అన్నారు. పర్మిషన్‌కి మంచి నిర్మిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో రాజ్యసభ సభ్యుడి ప్రత్యేక పూజలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 25): షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు కనకమెడల రవీంద్రనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జానంపేట వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఎంతో పవిత్రత ఉందన్నారు. ఇక్కడ కోరిన కోర్కెలు ఇట్టే తీరుతాయనే నానుడి ఉందని, ఇక్కడ పూజలు చేయడం ఆనందంగా ఉందన్నారు. నకనక మెడల రవీంద్రనాథ్ రాకతో ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్‌గౌడ్, ఒగ్గు కిషోర్, భాస్కర్‌గౌడ్, తోకల దామోదర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భూపాల్, రాంభూపాల్, సతీష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## "ఆచరాణాత్మక ప్రాప్యత" పై కేంద్రీకరణతో ఎల్విపిఇఐ గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే (జిఎఎడి) 2024ను నిర్వహించింది



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆచరణాత్మక ప్రాప్యతపై కేంద్రీకరించి సమగ్ర డిజిటల్ పరిసరాలను సమర్ధిస్తూ ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ మరియు హల్లోఎ11వై కమ్యూనిటీ సంయుక్తంగా గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే (జిఎఎడి) 2024ను నిర్వహించారు.

కార్యక్రమంలో 125 మందికి పైగా పాల్గొన్నవారిలో దృష్టి పునరావాస మరియు సాంకేతిక నిపుణులు, దృష్టి వైకల్యాలున్న వ్యక్తులు, వారి కుటుంబాలు, మరియు రంగంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న ఇతర నిపుణులు ఉన్నారు. అందరికీ మరింత సమగ్రమైన డిజిటల్ వాతావరణాన్ని రూపొందించడానికి వీలు కల్పిస్తూ, మరింత అందుబాటులో ఉండగల వెబ్‌సైట్‌లు, ఈ-కామర్స్ సైట్‌లు మరియు పిడిఎఫ్ లు రూపొందించడంలో విలువైన అంతర్దృష్టులను పాల్గొన్నవారికి ఈ కార్యక్రమం అందించింది. ఇది అర్ధవంతమైన సంభాషణ మరియు సహకారానికి వేదికగా ఉపయోగపడింది.

"హల్లోఎ11వై కమ్యూనిటీ సహకారంతో ఇటువంటి విజయవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉన్నది. నిపుణులను మరియు వాటాదారులను ఒకచోటికి తీసుకురావడం ద్వారా మేము ప్రాప్యత గురించిన సంభాషణను ముందుకు తీసుకువెళ్లడం మరియు మరింత సమగ్ర సమాజం దిశలో స్పష్టమైన చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాము," అన్నారు డా బ్యూలా క్రిస్టీ, నెట్వర్క్ అసోసియేట్ డైరెక్టర్ %-% విజన్ రీహాబిలిటేషన్, ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్.

గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే అనేది డిజిటల్ డిజైన్ మరియు అభివృద్ధి అన్ని అంశాలలో అందుబాటుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం గురించి కీలకమైన జ్ఞాపికగా పనిచేస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు అవగాహన పెంచడమే కాకుండా అందరికీ మరింత సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మించే దిశలో దృఢమైన చర్యలను ప్రేరేపిస్తాయి.



కార్యక్రమంలో బారియర్ బ్రేక్, ఎపెక్స్ కోవాంటేజ్, గ్రెయిల్మేకర్ ఇన్నోవేషన్స్, హల్లోఎ11 వై, మరియు డిజిటల్ఎ11 వై నుంచి విభిన్న వక్తలు ఉపన్యాసాలు వెలువరించారు. ప్రాప్యతపై తమ నైపుణ్యం మరియు అంతర్దృష్టులను ఈ విశిష్ట వక్తలు పంచుకున్నారు, సమగ్ర సమాజాన్ని నిర్మించడంలో లోతైన అవగాహనకు గణనీయంగా తోడ్పడ్డారు.ఉపన్యాసాలలో ఈ క్రిందివికూడా ఉన్నాయి: కృత్రిమ మేధస్సు (ఎఐ) ద్వారా వెబ్-ప్రాప్యతను సాధికారం చేయడం సమీర్ ఒక యూఎక్స్ డిజైనర్ మరియు ప్రాడక్ట్ ఇన్నోవేషన్ కన్సల్టెంట్. ఆయనకు వివిధ పరిశ్రమలలో 17 సంవత్సరాల అనుభవం ఉన్నది. ఎఆర్/విఆర్ ఇంటరాక్షన్ మరియు డేటా ఎన్క్రిప్షన్లలో ఆయనకు పేటెంట్లు ఉన్నాయి. ఆయన అంతర్జాతీయంగా పురస్కారాలు పొందిన డిజైనర్ మరియు రచయిత. షాపిఫై వెబ్‌సైట్‌లను సరిదిద్దడంలో అందుబాటు సవాళ్లను పరిష్కరించడం షాపిఫై వెబ్‌సైట్‌ల పరంగా వెబ్ అందుబాటు సంబంధించిన క్లిష్టమైన సమస్యలను ప్రేమ్ నవాజ్ పరిశోధించారు. విభిన్న వినియోగదారుల సమూహాలు ఎదుర్కొంటున్న అడ్డంకులను అర్థం చేసుకోవడం నుంచి సమర్థవంతమైన పరిష్కార వ్యూహాలను అమలు చేయడంవరకు, పాల్గొన్నవారు ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో చేరిక మరియు సమ్మతిని నిర్ధారించడానికి విలువైన అంతర్దృష్టులు మరియు ఆచరణాత్మక పరిష్కారాలను పొందారు.

## ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ కార్యశాల



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు సమాజానికి మూల స్తంభాలు . తరతరాలుగా పిల్లలను ఉన్నత స్థాయిలో ఉన్నతీర్చిదిద్దుటలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘం. సమర్ధవంతమైన ఉపాధ్యాయుడిగా ఉండడానికి చాలా కృషి, అంకిత భావం అవసరం.అంకిత భావంలో, శ్రద్ధాసక్తులతో పని చేయాలంటే ఉపాధ్యాయులకు తగిన శిక్షణ అవసరం. ఈ శిక్షణ తరగతులు నిర్వహించుటకు ఉన్నత స్థాయిలో జరుగుతున్న కార్యశాలలో ఆర్ పి ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు చక్కని తర్ఫీదు నిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులు 2024-25 సంవత్సరానికి గాను నారాయణ పాఠశాలల యాజమాన్యం దిల్సుఖ్నగర్ బ్రాంచిలో తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రతిరోజు గోపాల్ రెడ్డి ఏజీఎం హేమంబర్, ఆర్ఐ రవిప్రసాద్, ఆర్ మరియు డి శివరంజనీ, తెలంగాణ పదవ తరగతి ఇన్చార్చ్ ముంతాజ్, హెచ్ ఎస్ రఫీ, మనోహరారెడ్డి, ఆజాద్, పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ ఉపాధ్యాయులను పర్యవేక్షిస్తూ, ప్రోత్సహిస్తున్నారు. ఉపాధ్యాయులకు కావలసిన మౌళిక సదుపాయాలను ఏవో కిరణ్ కుమారి





హైదరాబాద్ పర్యటనలో ఉన్న మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి. మెహన్ యాదవ్ జీనీ బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మేజర్ న్యూస్, జుబ్లీహిల్స్

### కవితాప్రపంచంలో దూసుకువచ్చిన వేగుచుక్క విశ్వనాధుల పుష్పగిరి

## విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 7వ వార్షికోత్సవం నేడు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కేవలం సానుకూల దృక్పథంతో రాసే కవిత్వాన్ని ముఖ్యంగా యువత అంతగా రుచించదు.అన్యాయాలు, ఆక్రం దనలు, ఆక లి కేకలు విన్పిస్తుంటే వారి మనసు ఊరికే ఉండలేదు. ఉద్య మబాట పడుతుంది. సమా జాభ్యు దయానికి ఓ అడుగు ముందుకు పడుతుంది. కొంతమంది యువకులు భావన నవజీవన బృందావన నిర్మాతల్లా ముందుయుగపు దూతల్లా సామాజిక వాతావరణంలోకి వేగుచుక్కలై దూసుకువస్తారు. తెలంగాణ ఉద్యమసమయంలో తెలంగాణలో కవిత్వం,పాట ప్రజల్ని ఉరికించింది. ఊపేసింది. స్తబ్ధుగా ఉన్న అక్షరాన్ని అగ్నిపర్వతం చేస్తున్న దిగ ంబర కవితాప్రక్రియలో కవిగా నెట్‌జెన్లలో పేరుతెచ్చుకుంటున్న యువకుడు విశ్వనాధుల పుష్పగిరి.సమాజాన్ని సమాజ పోకడల్ని ప్రాపంచిక దృక్పథంతో సామాజిక విప్లవాన్ని, సాహిత్యాన్ని పలవరించే పుష్పగిరి చాలా తక్కువ కాలంలోనే సాహితీప్రపంచంలో తనదైన ముద్రవేసుకున్నాడు. శాశ్వితంగా నిలిచి వెలిగే కవిత్వాన్ని అందించాడు.నరమాంస భక్షణ 2012,కైవారం -2013కవితాసంకలనాలను వెలువరించాడు. గరిమనాభి పుస్తకం రాబోతుంది. 2017లో విశ్వకర్మ నాలెడ్జ సెంటర్‌ను ప్రారంభించాడు. విస్తృతంగా విశ్వక ర్మ సంస్కృతి సంప్రదాయాలను జాతీయస్థాయిలో ప్రచారం చేస్తున్నాడు.ప్రతియేటా విశ్వకర్మ లె జండరీ అవార్డులను ఇస్తూ విశ్వకర్మ సమాజంలోని ప్రతిభావంతులను గుర్తించి సమాజానికి పరిచయం చేస్తున్నాడు. నేడు 26మే- ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాయంత్రం 5గం.లకు పురస్కారాల కార్యక్రమాన్ని పుష్పగిరి నిర్వహిస్తున్నాడు.

# ‘చౌడూరి’ ఆణిముత్యాలతో వికాసం



ముషీరాబాద్,మేజర్న్యూ : చౌడూరి నరసింహారావు రచించిన ‘ఆణిముత్యాలు’వ్యక్తిత్వ వికాసాన్ని అందిస్తున్నాయి. ముఖ్యంగా యువతకు తమ లక్ష్యసాధనకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. కవి తన వ్యక్తిగత జీవితంలో అనుభవాలను క్లుప్తీక రించి,సాంద్రీకరించి 4 పాదాల్లో సత్యాలను చెప్పిన తీరు గొప్పగా ఉంది. వ్యక్తిగత జీవితంలో క్రమశిక్షణ,సాధించిన విజయాలు,కుటుంబజీవితం,సామాజిక జీవితం చౌడూరి న రసింహారావు రచనలో ప్రతిఫలిస్తుంది. ఆధునిక సమాజంలో పద్యాలు,శ్లోకాలు అర్థంకాని సందర్భంలో సూటిగా తెలుగులో వాడుకభాషలో జీవిత సత్యాలను కవి తెలిపిన తీరు విస్మయపరుస్తుంది. సుమారు 410 ఆణిముత్యాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ప్రతి ఆణిముత్యం విలువైనదే. 90శాతం వ్యక్తిత్వ వికాసాన్ని తెలిపే ఆణిముత్యాలు ఉన్నాయి.ఒడి బడి గుడి త్రివేణి సంగమాలు..సమాజ పురోగమనానికి దోహదపడే ముఖ్యసాధనాలు/అనుకోకుండా నీకు లభించేది కాదు గెలుపు..అలవాటుగా దాన్ని మార్చుకుంటే నీ జీవితానికి అది కొత్త మలుపు...ఇలా వీరి కవిత్వం ఉంది.వ్యక్తిత్వ వికాసంతో సమాజ ఉన్నతి వీరి ఆణిముత్యాల కవితాత్మ!

# ప్రియకాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో భవనానికి స్వల్ప అగ్నిప్రమాదం

సిటీబ్యూరో,మేజర్న్యూస్: గుడిమల్కాపూర్‌లోని ప్రియ కాలనీలోగల ఓ మూడు అంతస్థుల భవనంలో ఆకస్మాత్తుగా ఏ.సి.లో షార్ట్ సర్క్యూట్‌వల్ల శనివారం ఉదయం 6.00నుంచి 7.00 గంటల సమయంలో ఆకస్మాత్తుగా దట్టమైన పొగలు రావడంతో, వెంటనే అపార్టుమెంట్ యాజమానులు అప్రమత్తంఅయి, స్థానిక పోలీసులకు తగిన సమాచారం ఇవ్వడంతో, స్థానిక పోలీసులు అగ్నిమాపక శాఖ అధికారులకు తగిన సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని, మంటలతోకూడి పొగను చల్లార్చడంతో భవనవాసులు ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం తెలిసిన వెంటనే నాంపల్లి ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్,స్థానిక కార్పొరేటర్,బల్దియా మెహిదీపట్నం సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. పగిడి కృష్ణామూర్తి,సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్‌రావు సిబ్బందికూడ పాల్గొని,మంటలను అర్పడంలో తమ వంతు సహకారం అందించారు.



# అయోధ్యలోని శ్రీబాల రాముడిని దర్శించుకున్న సంఘ సేవకుడు రిధేష్ జాగిర్దార్ దంపతులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్: అయోధ్యలోని శ్రీబాల రాముడి మందిరాన్ని నగరానికి చెందిన సంఘ సేవకుడు,లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,ఆమె సతీమణి తోరల్ జాగిర్దార్‌లుకల్సి శ్రీబాల రాముడిని దర్శించుకుని,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముడి మందిర నిర్మాణంకోసం నాడు ఎంతో మంది సాధు,సంతులు,హిందూవులు తమ ప్రాణాలనుసైతం త్యాగం చేశారని,వారి త్యాగాలను గుర్తించి, భారత ప్రధాని నరేంద్ర మోడి అయోధ్యలో శ్రీబాల రాముడి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించడంలో ఎంతో కృషి చేయడం అభినందనీయమన్నారు.



# ఈనెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో ఫార్మాలిటికా ఎక్స్‌పో

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ఫార్మాస్యూటికల్ హబ్ హైదరాబాద్లోని హైటెక్స్లో ఈనెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు హైదరాబాద్లోని హైటెక్స్లో ఫార్మాలిటికా ఎక్స్పో నిర్వహించనున్నట్లు ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ తెలిపారు. ఈ ఎక్స్పోలో ఫార్మా మెషినరీ, ప్యాకేజింగ్, ల్యాబ్ ఎనలిటికల్, క్లీన్రూమ్, ఫార్మా ఇంగ్రిడియెంట్స్ విభాగాలలో తాజా ఆవిష్కరణలు, వ్యాపార అవకాశాలను ప్రదర్శించడానికి కీలకమైన వ్యాపార వేదిక ఇదన్నారు. పరిశ్రమల ప్రముఖులు, ఆవిష్కర్తలు, వాటాదారులను ఏకతాటిపైకి తీసుకువస్తుందన్నారు. పార్టిసిపెంట్లు నెట్వర్కింగ్లో నిమగ్నమై ఉంటారన్నారు. ఫార్మాస్యూటికల్ రంగాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి ఇది ఎంతగానో ఉపకరించనుందని తెలిపారు. ఇది పదో ఎడిషన్ అన్నారు. ఈ ఫార్మాలిటికా 2024లో దేశవ్యాప్తంగా ఉన్న వెయ్యికి పైగా బ్రాండ్లను ప్రదర్శించే రెండు వందలకు పైగా ఎగ్జిబిటర్ల భాగస్వామ్యాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఇందులో ష్నైడర్ ఎలక్ట్రిక్, ఇంటిగ్రేటెడ్ క్లీన్రూమ్ టెక్నాలజీ, నికోమాక్ తైకిషా క్లీన్ రూంసొల్, క్లీన్ రూంసెంట్, ఇన్స్ట్రుమెంట్స్ కంపెనీ, అమీ పాలిమర్ తదితర ఉన్నాయన్నారు. ఈ ఈవెంట్ బీడీఎంఏఐ, ఎఫ్ఓపీఈ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ తదితర అసోసియేషన్ల మద్దతును పొందిందన్నారు. వికసిత్ భారత్ ఆర్థిక బ్లూప్రింట్లోని ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల వృద్ధి విలువ ఆధారిత ఆవిష్కరణ, పరిశోధన, ప్రపంచ సరఫరా గొలుసుపై ఆధారపడి ఉంటుందన్నారు. నేషనల్ పాలసీ ఆన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ ఫార్మా మెడ్టెక్ సెక్టార్, ఆయుష్మాన్ భారత్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలు పరిశోధన సామర్థ్యాలను మెరుగుపరచడానికి, ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ను విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఔషధాలపై ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్లో రూ. 90,658.63 కోట్లకు చేరుకోవడం, గతంతో పోలిస్తే 12.6 శాతం పెరుగుదల, రూ. ఎఫ్వై25లో బల్క్ డ్రగ్ పార్క్లను ప్రోత్సహించడానికి 1,000 కోట్లు కేటాయించడం నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. 2047 నాటికి యూఎస్ 450 బిలియన్ల డాలర్లకు చేరుకోవాలనే లక్ష్యంతో ఉందన్నారు. పరిశ్రమ ఆర్థిక వృద్ధికి, ఉపాధి అవకాశాలకు ఆజ్యం పోస్తుందన్నారు. ఆర్ డీ ప్రక్రియలను విప్లవాత్మకంగా మార్చడానికి డేటా అనలిటిక్స్, ఏఐ/ఎంఎల్ వంటి డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించుకుంటుందని తెలిపారు.

## షాహిద్ వీర్ అర్జున్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించిన ఖటిక్ సమాజ్ రాష్ట్రీయ ఏక్తా మంచ్ అధ్యక్షులు దేవ్‌రాజ్ సింగ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్: షాహిద్ వీర్ అర్జున్ వర్థంతిని పురస్కరించుకుని బలిదాన్ దినోత్సవంలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ఖటిక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దేవ్‌రాజ్‌సింగ్ ప్రత్యేకంగా షాహిద్ అర్జున్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, దేశ రక్షణలో అర్జున్ సింగ్ అందించిన సేవల గురించి శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో లఖన్‌సింగ్,దేవంద్ర కుమార్ రామ్ సింగ్,టేకేదార్ తదితరులు పాల్గొని అర్జున్‌సింగ్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

## సైదాబాద్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆరోగ్యం-పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్: మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ,నాంపల్లి కోర్టు,హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సైదాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రత్యేకంగా ఆరోగ్యం-పరిశుభ్రతమీద ప్రత్యేక అవగాహన కార్యక్ర మం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి హోమ్ సూపరింటెండెంట్ నాగేశ్వం రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి,టీచర్ సుజాత, ఉమేష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొ న్నారు.

# మానసగీతం ‘తులసీ’ తీర్థం ..అక్షర కౌముది.. తులసీ వెంకట రమణాచార్యులు

ముషీరాబాద్,మేజర్న్యూస్ : తులసీ వెంకట రమణాచార్యులు వెలువరించిన కవిత్వం ‘మానసగీతం’.ఇది తులసీ తీర్థమే!తల్లిదండ్రులు తులసీ ఆండాలమ్మ,శేషాచార్యులకు ఈ పుస్తకాన్ని కవి అంకితమిచ్చాడు. 51కవితల పుస్తకం ఇది. ఇల దేవత మాతృమూర్తియే(పే24)అని అమ్మపై ప్రేమను చాటుకున్నాడు కవి.తమ జీవితాన్ని శ్రమకే అంకితం చేసిన ధన్యజీవులు శ్రామికలు(పే32),ఈతి బాధలు తీరి ఇంటి ఇలవేల్పు దేవతగా ఏడుపాయల దుర్గమ్మ రక్షయే మాకు(పే47),ధర్మనిలయమే కాని ధర్మ సత్రం కాదు ,కారాదు నా ,దేశం (పే51)అని దేశభక్తిని చాటుడు కవి.అంతర్జాలం ఇది అంతుచిక్కని మాయాజాలం(పే63)..నెట్ పై కవిత్వం అందించాడు.వెలుగు జిలుగుల విధాత కూలీ అంటాడు కవి. గుంపుల మాధవరం కు చెందిన కవి తులసి వెంకట రమణాచార్యులు.ఆనంద్ బాగ్ మల్కాజ్‌గిరిలో అర్చకునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు ఈ కవి. అక్షర కౌముది...తులసి వెంకట రమణ చార్యులు!

### కవితాప్రపంచంలో దూసుకువచ్చిన వేగుచుక్క విశ్వనాథుల పుష్పగిరి

# విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 7వ వార్షికోత్సవం నేడు..



ముషీరాబాద్,మేజర్న్యూస్ : కేవలం సానుకూల దృక్పథంతో రాసే కవిత్వాన్ని ముఖ్యంగా యువత అంతగా రుచించదు. అన్యాయాలు, ఆక్రందనలు, ఆక లి కేకలు విన్పిస్తుంటే వారి మనసు ఊరికే ఉండలేదు. ఉద్యమబాట పడుతుంది. సమా జాభ్యుదయానికి ఓ అడుగు ముందుకు పడుతుంది. కొంతమంది యువకులు భావన నవజీవన బృందావన నిర్మాతల్లా ముందుయుగపు దూతల్లా సామాజిక వాతావరణంలోకి వేగుచుక్కలై దూసుకువస్తారు. తెలంగాణ ఉద్యమసమయంలో తెలంగాణలో కవిత్వం,పాట ప్రజల్ని ఉరికించింది. ఊపేసింది. స్తబ్దుగా ఉన్న అక్షరాన్ని అగ్నిపర్వతం చేస్తున్న దిగ ంబర కవితాప్రక్రియలో కవిగా నెట్‌జెన్లలో పేరుతెచ్చుకుంటున్న యువకుడు విశ్వనాథుల పుష్పగిరి.సమాజాన్ని సమాజ పోకడల్ని ప్రాపంచిక దృక్పథంతో సామాజిక విప్లవాన్ని, సాహిత్యాన్ని పలవరించే పుష్పగిరి చాలా తక్కువ కాలంలోనే సాహితీప్రపంచంలో తనదైన ముద్రవేసుకున్నాడు. శాశ్వితంగా నిలిచి వెలిగే కవిత్వాన్ని అందించాడు.నరమాంస భక్షణ 2012,కైవారం -2013కవితాసంకలనాలను వెలువరించాడు. గరిమనాభి పుస్తకం రాబోతుంది. 2017లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించాడు. విస్తృతంగా విశ్వక ర్మ సంస్కృతి సంప్రదాయాలను జాతీయస్థాయిలో ప్రచారం చేస్తున్నాడు.ప్రతియేటా విశ్వకర్మ లె జండరీ అవార్డులను ఇస్తూ విశ్వకర్మ సమాజంలోని ప్రతిభావంతులను గుర్తించి సమాజానికి పరిచయం చేస్తున్నాడు. నేడు 26మే- ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాయంత్రం 5గం.లకు పురస్కారాల కార్యక్రమాన్ని పుష్పగిరి నిర్వహిస్తున్నాడు.

## మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌జీని సత్కరించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్: మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌జీ నగరానికి విచ్చేసిన సందర్భంగా శనివారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జసమత్ పటేల్,ట్రస్టీ తరుణ్ మెహతా,ముఖేష్ జైన్ చౌహాన్, శ్రీరాంరెడ్డి, బి.జె.పి.ఉపాధ్యక్షులు రాహుల్‌జీ కొఠారిలు మర్యాద పూర్వకంగా సి.ఎం. మోహన్ యాదవ్‌జీనికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగల కు అడ్డుగా వస్తున్న చెట్టకొమ్మను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు 33/11కేవీ ఆలీప్ ఎస్ఎస్ నుండి వెలువడే 1.11కేవీ ఆలీప్ ఓహెచ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 03.00 నుండి 04.30 వరకు 33/11కేవీ అలీప్ ఎస్ఎస్ నుండి వెలువడే 11కేవీ అలీప్ కేబుల్ ఫీడర్ పరిధిలోని ఆలీప్ మొత్తం పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఇందుకు ప్రజల సహకరించాలని ప్రగతి నగర్ ఏఈ డి. సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రాసెసింగ్ యంత్రాల కొనుగోలు, ఇన్సులేషన్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 25) : మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలో పరిశ్రమల పునరుత్పత్తి పథకంలో భాగంగా సూక్ష్మ చిన్న, మధ్య తరహా మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రాసెసింగ్ క్లస్టర్ నిర్మాణానికి కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ యంత్రాల కొనుగోలు, ఇన్సులేషన్ కోసం ఏర్పాట్లను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు పరిశీలించారు. శనివారం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పూడూరులోని ఆదర్శ రైతు సేవా సహకార సంఘంలో సంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి పథకం క్రింద సూక్ష్మ, చిన్న, మధ్యతరహ మంత్రిత్వ శాఖ వారి ఆర్థిక సహాయంతో కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ క్లస్టర్ నిర్మాణానికి ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు మాట్లాడుతూ...

మేడ్చల్ మండలంలోని మార్కెట్ల నుండి ఏటా సుమారు 190 టన్నుల కూరగాయలు, పండ్లు వ్యర్థమవుతున్నాయని ఇట్టి వ్యర్థాన్ని అరికట్టడానికి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కూరగాయల ధరలు పడిపోయినప్పుడు వాటిని కట్ చేసి కూరగాయలు మరియు కట్ ఫ్రూట్స్ ప్యాకింగ్, సాసులు, ప్యూరీ, పౌడర్, చట్నీలను చేయడానికి ఉపయోగపడతాయ న్నారు. దీనికి గాను సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ క్లస్టర్ పనులను కలెక్టర్ పరిశీలించి తగిన సలహాలు సూచనలు సంబంధిత అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నీరజ గాంధీ, ఎన్ ఐ -ఎం ఎస్ ఎం ఇ అధికారి సూర్య ప్రకాష్ గౌడ్, ఆదర్శ రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఉప్పల్‌లోని... ధనుంజయ్ డయాగ్నస్టిక్ సెంటర్ సీజ్

- నిబంధనలు పాటించని కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా: రఘునాథ స్వామి



ల్యాబ్ నిర్వాహకులతో మాట్లాడుతున్న డిఎం ఎచ్ఓ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 25)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్: టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: ఎన్.నారాయణరావు,డా.చంద్ర కళ, ప్రోగ్రాం అధికారి (మాతృ-శిశువు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్: సౌందర్య లత, శ్రీనివాస్‌లు శనివారం ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల వద్ద ఉన్న ధనుంజయ్ డైగ్నోస్టిక్ కేంద్రం, అల్ట్రాసౌండ్ మెషిన్ లను తనిఖీ చేసి సీజ్ చేశారు. ఈ సెంటర్లలో గర్భనిర్ధారణ ప్రక్రియలకు సంబంధించిన అంశాలను పేర్కొనకపోవడం, ఫారం -ఎఫ్‌లను సరిగ్గా పూర్తి చేయక పోవటం, వైద్యులు స్కానింగ్ చేయటం, నివేదికలపై సంతకాలు చేయకపోవటం, రిజిస్టర్‌లను నిర్వహించకపోవడం, ఆన్‌లైన్‌లో సమర్పించకపోవడాన్ని గుర్తించారు. ఎంట్రీలు, ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ దయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్ 1994 నిబంధనలను పాటించని వాటిని సీజ్ చేశామని అన్నారు.ఈ సందర్భంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘునాథ స్వామి మాట్లాడుతూ, జిల్లాలో గర్భ నిర్ధార్ధిత స్కాన్లలో సరైన దస్తావేజులు లేనిచో ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ దయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్, 1994 క్రింద కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ల్యాబ్‌ను సీజ్‌చేసి నోటీసులు అందజేస్తున్న దృశ్యం.

## మా కడుపులు కొడుతున్న ఆర్టీసీ అధికారులు

### కాపాడండీ స్పీకర్‌సార్... చిరువ్యాపారుల వేడుకోలు



మర్పల్లి మేజర్‌న్యూస్ (మే25) గత30 ఏండ్లగా మర్పల్లి మండల కేంధ్రంలోని ఆర్టీసీబస్‌స్టాండ్ ఎదురుగా రొడ్డుకు ఓవైపు చిరు వ్యాపారస్థులు చిన్న,చితకా వ్యాపారాలుచేసుకుంటూ తమ పిల్లను పోశించుకుంటు జీవనం కొనసాగిస్తున్నారం, ఇప్పుడుఆర్టీసీ అధికారులు ఇది మాస్థలం ఖాళీ చేయాలంటూ వ్యాపారస్థులకు హుకుం జారీచేయడంతో ఒకే సారీ ఎక్కడికి వెళ్ళాలో దిక్కుతోచకా కాపాడండీ స్పకర్ సారు అంటేవికారాబాద్ ఎమ్మేల్యే స్పీకర్ ప్రసాద్కుమార్‌ను చిరు వ్యాపారులు వేడుకుంటున్నారు.బసాడ్ ముందరా ఆర్టీసీకి కూడా సంబ్దం లేదు కానీ షాపులను తొలగించాలనీ అధికారులుఒకేసారీ బెదిరించడంతో ఎక్కడికి వెళ్ళాలో ఒకేసారీ 25 మంది వ్యాపారులు బెంబేలెతి పోతెన్నారు.ప్రభూత్వం ఆదరించి మాకు మరో చోట స్థలం కేటాయించిన తర్వాత అయినా ఖాళీ చేసే విదంగా సహాయం చెయ్యాలనీ స్పకర్ సార్‌కు వేడుకుంటున్నారు. మాచిరు వ్యాపారుల కోరిక మన్నించి మమ్మలను ఆదుకోవాలనీ ప్రసాద్‌కుమార్ స్పీకర్ సార్‌ను కోరుతున్న చిరు వ్యాపారులు

## చౌదరిగూడలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



ఘట్ కేసర్, మేజర్ న్యూస్( మే 25) : ఘట్కేసర్ మండలం చౌదరిగూడ గ్రామ పరిధిలోని పలు కాలనీలలో నిబంధనలను అతిక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణల కూల్చివేతలు పంచాయితీ కార్యదర్శి శశి కుమార్ ఆధ్వర్యంలో రెండవ రోజు శనివారం ముమ్మరంగా కొనసాగాయి. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నింబధనలను అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని, అనుమతుల మేరకు నిర్మాణాలు చేపట్టాలని హెచ్చిందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ ప్రవేశాలకు ధరకాస్తుల ఆహ్వానం : ఐటీఐ ప్రిన్సిపాల్ పి. శంకరయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 25)ః జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ విద్యా సంస్థల్లో 2024-2025, విద్యా సంవత్సరానికి మొదటి విడత ప్రవేశానికి దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శనివారం ప్రభుత్వ ఐటీఐ అల్వాల్ ప్రిన్సిపాల్/కన్వీనర్ పి. శంకరయ్య ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రవేశాల కోసం జూన్ 10 వ, తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10 వ తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఐటీఐకి పదవ తరగతి, కొన్ని ట్రేడ్‌లకు 8 వ తరగతి అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని,ఇతర వివరాలకు ఫో.నం. 8985415042 లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పి. శంకరయ్య సూచించారు.

# చరిత్రలో నిలిచిపోయేలా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 25) తెలంగాణా స్వరాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయేలా ప్రభుత్వం నిర్వహిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు. జూన్ 2 న పేరెడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకలకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ .తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీ కే దక్కిందన్నారు. దశాబ్ది వేడుకల నేపథ్యంలో సోనియా గాంధీ తో పాటు అమర వీరుల కుటుంబాలను, తెలంగాణ ఉద్యమ కారులను సన్మానించి అభినందనలు తెలుపడం జరుగుతుందనీ మల్లు రవి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని స్వరాష్ట్రం ఇచ్చిన సోనియాకు కృతజ్ఞతలు తెలు పాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు.సమావేశంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, అమన గల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యా ట నరసింహా వీరస్వామి.తదితరులు పాల్గొన్నారు.


# గ్యాస్ రీఫిలింగ్‌కు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు

### 91 కమర్షియల్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 25):గ్యాస్ సిలిండర్ల రీఫిలింగ్ కు పాల్పడుతున్న ముఠా గుట్టును ఎస్ఓటీ పోలీసులు రట్టు చేశారు.గ్యాస్ సిలిండర్ల నుంచి అక్రమంగా కమర్షియల్ సిలిండర్ లోకి గ్యాస్ రీఫిలింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు. భారీగా గ్యాస్ సిలిండర్ లను సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో తలాబ్ కట్టకు చెందిన షేక్ రెహమాన్,బబ్లు అనే వ్యక్తులు వంటగ్యాస్ సిలిండర్ల నుంచి గ్యాస్ ను కమర్షియల్ సిలిండర్లోకి అక్రమంగా రిఫీలింగ్ చేస్తున్న సమాచారం అందడంతో పహాడీ షరీఫ్ పోలీసులతో కలిసి ఎస్ఓటి పోలీసులు జరిపిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి,వారి నుంచి 34 గో గ్యాస్ కమర్షియల్ ఖాళీ సిలిండర్లు, 13 గో గ్యాస్ కమర్షియల్ ఫుల్ సిలిండర్లు,15 భారత్ గ్యాస్ కమర్షియల్ పూర్తి సిలిండర్లు, 14 భారత్ గ్యాస్ కమర్షియల్ ఖాళీ సిలిండర్లు,15 ఇండియన్ గ్యాస్ కమర్షియల్ ఖాళీ సిలిండర్లు,13 రీఫిలింగ్ రాడ్లు, 1 డిజిటల్ బరువు యంత్రం స్వాధీనం చేసుకొని, సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## నేడు విద్యుత్తు సరఫరాకి అంతరాయం



మహేశ్వరం, మేజర్ న్యూస్( మే 25): పరిశ్రామిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోనే విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ చక్రపాణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.పారిశ్రామిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 1వరకు చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుందని, మంఖల్ ఇండస్ట్రియల్ ఏరియా, ప్లాస్టిక్ పార్క్ ఏరియా, చిరపాల్ కంపెనీ, బిటిఆర్, మ్యాక్ రాచలూరు గేట్, ప్రజయ్ విల్లాస్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందిని ఏఈ చక్రపాణి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.